సాక్షి
మంగళగిరి, తాడికొండ
బుధవారం । 12 । ఏప్రిల్ । 2023

జగనన్నే మా భవిష్యత్ అంటున్న ప్రజలు



నవులూరులో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు



13వ వార్డు సచివాలయ పరిధిలో ప్రజలతో మాట్లాడుతున్న పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు ఎన్.రాజనారాయణ, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల

మంగళగిరి: నియోజకవర్గ ప్రజలు జగనన్నే మా భవిష్యత్ అంటున్నారు. నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో ఆయా వార్డుల కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్నారు. మంగళవారం నగర పరిధిలోని నవులూరులో జరిగిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు పాల్గొని ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. మంగళగిరిలోని పలు వార్డు సచివాలయాల పరిధిలో పార్టీ పరిశీలకులు నిమ్మకాయల రాజనారాయణ పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి పార్టీ అందజేసిన సర్వే ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులైన ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు తరలి వచ్చి జగనన్నే మా భవిష్యత్తు అంటున్నారని తెలిపారు. అవినీతి, రాజకీయాలు లేకుండా కుల, మతాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందడం దేశ రాజకీయాల్లోనే ప్రప్రథమంగా నిలిచిందన్నారు. నగర పరిధిలోని నిడమర్రు, నవులూరు, కాజ, ఆత్మకూరు, కొప్పురావు కాలనీ, బాపనయ్యనగర్, నీరుకొండ శిబిరం, కొత్తపేట ఆయా వార్డుల్లో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్ పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు సంకె సునీత, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ అన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి, పార్టీ నాయకులు ఈపూరి ఆదాం, ఎండీ ఫిరోజ్, ఆకురాతి రాజేష్, దేవళ్ల సుబ్బారావు, రాంబాబు, సురేష్, ఎస్కే షంషాద్, పద్మావతి, బొమ్ము సాంబిరెడ్డి, సుబ్బారావు, ఆయా వార్డు కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

మంగళగిరి: నగర పరిధిలోని ఆత్మకూరులో మంగళవారం రాత్రి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకులు నిమ్మకాయల రాజనారాయణ, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అన్నపురెడ్డి బ్రహ్మారెడ్డిలు పాల్గొని ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించి సర్వే నిర్వహించారు.

కార్యక్రమంలో జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, సీనియర్ నాయకులు బొమ్ము శివరామిరెడ్డి, సాంబయ్య, నాగేశ్వరరావు, ఎండీ ఫిరోజ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో పాల్గొన్న నియోజకవర్గ పరిశీలకులు నిమ్మకాయల రాజనారాయణ, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి తదితరులు



నానమ్మకం నీవే జగనన్న స్టిక్కర్‌ను అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు కత్తిరేణమ్మ

పేదలపక్షపాతి సీఎం జగన్

ఫిరంగిపురం: పేదల పక్షపాతి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ అన్నారు. మండలకేంద్రంలోని క్రీస్తునగర్‌లో మంగళవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జేసీఎస్ మండల కన్వీనర్ పి.మరియబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వపథకాలు వివరిస్తూ నా నమ్మకం నీవే జగనన్న స్టిక్కర్‌ను అంటించారు. కార్యక్రమంలో పి.జేమ్స్‌ఇన్నయ్య, కె.చిన్నప్పరెడ్డి, పి.జోసఫ్, ఎస్.నాగరాజు, ఆర్.రంజన్ బాబు, ఇశ్రాయిల్, సాల్మన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

మంగళగిరి: వివిధ అనారోగ్య సమస్యలతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులు పంపిణీ చేశారు. మంగళవారం ఆటోనగర్‌లోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాధితులకు రూ.5లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. కొమ్మారెడ్డి సామ్రాజ్యంకు రూ.1.40లక్షలు, పోతురాజు వెంకట రమణకు రూ.50వేలు, చింతలచెరువు కమల కుమారికి రూ.70వేలు, శ్యామల తులశమ్మకు రూ.1.40లక్షలతో పాటు మరో బాధితురాలికి రూ.లక్ష చెక్కును అందజేశారు.





జగనన్న పాలనకు బ్రహ్మరథం

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త సురేష్‌కుమార్
- ఫణిదరంలో గడపగడపకు మన ప్రభుత్వం



తాడికొండ మండలం ఫణిదరం గ్రామంలో మహిళలకు అందిన సంక్షేమాన్ని వివరిస్తున్న కత్తెర సురేష్ కుమార్

ఫణిదరం(తాడికొండ): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జగనన్న పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. మంగళవారం తాడికొండ మండలం ఫణిదరం గ్రామంలో మూడో రోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి అందించని సంక్షేమ పథకాలను అందించిన జగనన్నకు రాష్ట్రంలో వస్తున్న ఆదరణ ఏంటో తెలియాలంటే టీడీపీ నాయకులు ఇంటింటికీ తిరిగి తాము అందించే సంక్షేమ పథకాల కరపత్రాలను చదివి లబ్ధిదారులతో మాట్లాడి తెలుసుకొని వాస్తవంలోకి తొంగి చూడాలన్నారు. కడుపులో పెరుగుతున్న బిడ్డ దగ్గర నుంచి వృద్ధాప్యంలో ఉన్న వారి వరకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్నారనడంలో సందేహం లేదన్నారు. గత ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను కేవలం తమ పార్టీ నాయకులకు, కొన్ని వర్గాలకే పరిమితం చేసేవని, కానీ నేడు దానికి భిన్నంగా కుల,మత, ప్రాంత, పార్టీ, వర్గ విభేదాలు లేకుండా నేరుగా లబ్ధిదారుడి ఖాతాలకే సంక్షేమం అందుతుందంటే అది కేవలం జగనన్న పుణ్యమే అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం పూర్తిగా విఫలమై మూలన కూర్చుందని, ప్రజాదరణ కోల్పోయినప్పటికీ లేనిది ఉన్నట్లు చూపించుకునేందుకు ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకొని తప్పుడు ప్రచారానికి దిగడం సిగ్గుచేటన్నారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలకు చెక్‌పెట్టి 175 సీట్లలో విజయం సాధించడం ఖాయమని, అందులో భాగంగా ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రభుత్వం ద్వారా కలిగిన లబ్ధిని వివరించడం ద్వారా భరోసా వస్తుందన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్ల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొర్రా వెంకటేశ్వరరెడ్డి, ముఖ్య నాయకులు తాళ్ల శివ నాగరాజుయాదవ్, పసుపులేటి వెంకట్రావు, కంతేరు సర్పంచ్ బెజ్జం మహేష్‌బాబు, గ్రామపార్టీ అధ్యక్షుడు నక్కా రత్తయ్య, సచివాలయ కన్వీనర్ కల్వకొల్లు తిరుపతి వెంకయ్య, మాజీ సర్పంచ్ కర్నాటి అప్పారావు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం

తాడికొండ: తాడికొండ పోలీస్‌స్టేషన్ కూడలిలో మంగళవారం రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రైతు సంఘం మండల కార్యదర్శి కనగాల పూర్ణచంద్రరావు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



దాతృత్వం చాటిన ఎమ్మెల్యే ఆర్కే

- ఆర్థిక ఇబ్బందులపై ఓ మహిళ సామాజిక మాధ్యమాల్లో పోస్టు
- స్పందించిన ఆర్కే
- నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందజేత



శిరీషకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి తదితరులు

మంగళగిరి: సామాజిక మాధ్యమాల్లో వచ్చిన మెసేజ్‌కు స్పందించిన ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) ఓ మహిళ కష్టాన్ని తెలుసుకుని తన వంతు సహాయాన్ని అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. నగరంలోని కొత్తపేటకు చెందిన చిల్లపల్లి శిరీష మంగళవారం తాను ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని, ఇద్దరి పిల్లలతో కుటుంబ పోషణ జరుగక ఇబ్బందులు పడుతున్నట్లు తనను ఆదుకోవాలని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది. స్పందించిన ఎమ్మెల్యే ఆర్కే వెంటనే శిరీషకు రూ.10వేల ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు, చిన్నారులకు చాక్లెట్లు, బిస్కెట్లు అందించారు. పార్టీ నాయకులు మునగాల మల్లేశ్వరరావు, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి చేతుల మీదుగా శిరీషకు అందజేశారు. తమను ఆదుకున్న ఎమ్మెల్యే ఆర్కేకు శిరీష కృతజ్ఞతలు తెలిపింది.



అన్ని రంగాలలో బ్లాక్ చైన్ టెక్నాలజీదే భవిష్యత్

చలపతిలో మూడు రాజుల వర్క్‌షాప్ ప్రారంభం

మోతడక(తాడికొండ): అన్ని రంగాలలో డిజిటలైజేషన్ ఊపందుకుందని, అంతర్జాతీయంగా ఐటీ రంగంలోని కొలువుల్లో దాదాపు 15 శాతం బ్లాక్ చైన్ టెక్నాలజీ విభాగంలో ఉన్నందున భవిష్యత్తులో ఈ టెక్నాలజీదే ప్రాధాన్యత ఉంటుందని ఆక్వాటెక్ ఫౌండేషన్ సీఈఓ.ఎం మినీష్‌కుమార్, ఆక్వాటెక్ సీటీవో నీల చంద్రిక అన్నారు. మంగళవారం కళాశాలలో బ్లాక్‌చైన్ టెక్నాలజీ, హ్యాకథాన్, ఐడియా తాన్ అనే మూడు అంశాలపై ప్రారంభమైన మూడు రోజుల వర్క్‌షాప్‌కు వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ భవిష్యత్తులో అంతర్జాతీయంగా ఐటీ రంగంలోని కొలువుల్లో దాదాపు 15 శాతం బ్లాక్ చైన్ టెక్నాలజీ విభాగంలోనే ఉంటాయని, ఆయా రంగాల్లోని కార్యకలాపాల నిర్వహణకు అవసరమైన ప్రోగ్రామ్స్‌ను రూపొందించడం తప్పనిసరిగా మారుతుందన్నారు. ముఖ్యంగా క్రిప్టోగ్రఫీ నెట్‌వర్క్, డిస్ట్రిబ్యూటెడ్ సిస్టమ్స్ వంటి వాటికి సంబంధించిన ప్రోగ్రామింగ్‌లో విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. సాలిడిటీ ప్రోగ్రామింగ్ నేర్చుకోవడం ద్వారా కూడా ఉద్యోగావకాశాలు అందుకునే వీలుంటుందన్నారు. కార్యక్రమంలో మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి రంగారావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె నాగ శ్రీనివాసరావు, కో ఆర్డినేటర్ ఎస్ శాంతిప్రియ, ఎ ధర్మతేజ, వై సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా పోలేరమ్మ ఆలయ శతాబ్ది ఉత్సవాలు

ఫిరంగిపురం: ఫిరంగిపురం తూర్పుబజారులోని పోలే రమ్మ ఆలయ శతాబ్ది ఉత్సవాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే వేదపండితులు నారాయణం, ప్రసాదాచార్యులు, వంశీకృష్ణమాచార్యులు అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అష్టోత్తర, సహస్రనామ పూజలు చేశారు. భక్తుల గోత్రనామాలతో పూజలు చేశారు. గ్రామంలోని రసూల్‌పేట, రాజాపేట, కొత్తపేట, రేపూడి, లక్ష్మీపురం ప్రాంతాల నుంచి అనేకమంది మ హిళలు వచ్చి ఆలయం వద్ద పొంగలి పొంగించి చద్దులు సమర్పించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం దేవనర్తకి నాటకం ప్రదర్శించారు.





స్విమ్మింగ్ ఫూల్ పనులు వేగవంతం చేయండి



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే

మంగళగిరి: నగర పరిధిలోని ఆత్మకూరు గుంటూరు చానల్ వద్ద గల తాగునీటి పథకం ఆవరణలో నిర్మిస్తున్న స్విమ్మింగ్ ఫూల్ పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన స్విమ్మింగ్ ఫూల్ నిర్మాణ పనులను అధికారులతో కలసి పరిశీలించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ పాఠశాలలకు వేసవి సెలవులు ఇచ్చిన నేపథ్యంలో చిన్నారులకు, మహిళల ఆహ్లాదం కోసం నిర్మిస్తున్న స్విమ్మింగ్ ఫూల్ నిర్మాణ పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. వేసవి కాలంలో పెద్దలకు, పిల్లలకు, మహిళలు సేదతీరడంతోపాటు ఆరోగ్యాన్ని అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్‌ఈ శ్రీనివాసరెడ్డి, డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర పంటలతో అధిక లాభాలు

ఫిరంగిపురం: మండలంలోని 113తాళ్లూరు గ్రామంలో మంగళవారం రైతుసాధికారి సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజకుమారి పత్తి, మిరప పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. మిర్చి, పత్తి పంటలకు వచ్చే తెగుళ్లను ఎలా నివారించాలో రైతులకు వివరించారు. పత్తి, మిర్చి పంటలలో అంతర పంటలుగా కంది, బంతి, పప్పు చిక్కుడు, జొన్న వంటివి వేసుకున్నట్లయితే అధికంగా లాభాలు చేకూరుతాయని చెప్పారు. పత్తి విత్తనాలు శుద్ధి చేసి వేసినట్లయితే గులాబీరంగు వంటి తెగుళ్లను తట్టుకొనే శక్తి చేకూరుతుందన్నారు. రైతుసాధికారి సంస్థ రాష్ట్ర అధికారి ఇర్ఫాన్ అఖిల్, ఎన్ఎఫ్ఏ వెంకటరమణ, ఎం.లక్ష్మారెడ్డి, ఎస్‌డీఏ అన్నామణి పాల్గొన్నారు.

కిడ్నీ బాధితురాలికి ఆర్థిక సాయం


మంగళగిరి: నగర పరిధిలోని మెల్లెంపూడిలో కిడ్నీ బాధితురాలికి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) ఆర్థికసహాయం అందజేశారు. ఇటీవల జరిగిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పఠాన్ సబ్జియా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేయగా మంగళవారం పార్టీ నాయకులు కత్తిక రాఘవరావు, మున్నంగి వివేకానందరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఈదులమూడి శేఖర్, ఉయ్యూరు శివరామిరెడ్డి, బొమ్మారెడ్డి రాజా రామిరెడ్డి, వెంకట శివరామకృష్ణారెడ్డి, జలీల్, షేక్ అలం బుడే, షేక్ చిన్న నాగుల్ మీరాల చేతుల మీదుగా బాధితురాలు సబ్జియాకు అందజేశారు.





సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

మంగళగిరి: నగర పరిధిలోని యర్రబాలెంలో రైతులకు మంగళవారం సేంద్రియ వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. ఒడిశాలోని పర్లాకిమిడికి చెందిన సెంచూరియన్ వర్సిటీ అగ్రికల్చరల్ బీఎస్సీ విద్యార్థి ముళ్లపూడి అనూజ మాట్లాడుతూ సాగులో క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులు వాడటం కన్నా సేంద్రియ విధానంలో సాగుచేస్తే ఆరోగ్యవంతమైన పంట చేతికి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సేంద్రియ వ్యవసాయం చేసేందుకు చొరవ చూపాలని కోరారు. అనంతరం జీవామృతం తయారీ, దాని ఉపయోగాలను రైతులకు వివరించారు.









ఆదర్శప్రాయుడు పూలే

- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)
- ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి
- హాజరైన ఎమ్మెల్సీ మురుగుడు, ఆప్కో చైర్మన్ చిరంజీవి


ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే), ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి తదితరులు

మంగళగిరి: విద్య ద్వారానే సమ సమాజ స్థాపన సాధ్యమని నమ్మి ప్రతి ఒక్కరికి విద్యను అందించేందుకు పాటుపడిన పూలే దంపతులు ఆదర్శప్రాయులని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం నగరంలోని ఆటోనగర్‌లో గల ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవితో కలసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించేందుకు పూలే దంపతులు నడిచిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. అనంతరం నగర పరిధిలోని ఆత్మకూరు ముఖద్వారం వద్ద కల జ్యోతిరావు పూలే, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్కురోడ్డులోని ఎస్సీ, ఎస్టీ రైట్స్ యాక్ట్స్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే, బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర కమిషనర్ యు శారదాదేవి, డీఈ కృష్ణారెడ్డి, దుగ్గిరాల జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు సంకె సునీత, నాయకులు ఈపూరి ఆదాం, సుంకర రఘుపతిరావు, హస్సన్, దేవళ్ల సుబ్బారావు, దొడ్డక కృష్ణ, ఎండీ ఫిరోజ్, ఆకురాతి రాజేష్, ఆత్మకూరు మాజీ సర్పంచ్ బొమ్ము శివరామిరెడ్డి, ఎస్సీ,ఎస్టీ రైట్స్ యాక్ట్స్ రాష్ట్ర కార్యదర్శి కారుమంచి రామారావు, గరికముక్కు డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్పీ బెటాలియన్‌లో...

నగర పరిధిలోని ఆరవ ఏపీఎస్పీ బెటాలియన్‌లో జరిగిన జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ ఏఎస్‌వీ సుబ్బారెడ్డి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు హనుమంత్, దేవానంద్, ఆర్‌ఐలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నగర పాలక సంస్థ కార్యాలయంలో...

నగర పాలక సంస్థ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ హనుమంతరావులు పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిషనర్ యు శారదాదేవి, డీఈ కృష్ణారెడ్డి, ఏసీపీ వెంకటేశ్వర్లు, ఆర్‌ఓ బాబూరావులతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంగళగిరి: సమ సమాజం కోసం నిరంతం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయసాధనలో ప్రజలంతా భాగస్వాములు కావాలని వైఎస్సార్ సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకలలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మేకా వెంకటరామిరెడ్డి, పార్టీ నాయకులు బత్తుల దాస్, ముదిగొండ ప్రకాష్, బలసాని అనిల్, సయ్యద్ రసూల్, వేముల లక్ష్మీ రోజా తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో...

దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ దానబోయిన సంతోష స్వరూపరాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణలు పూలే చిత్రపటానికి పూలమాలలే సి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ దేవరపల్లి వీరయ్య, పార్టీ నాయకులు డి.వెంకటేశ్వరరావు(డీవీఆర్), గాలం ఫణీంద్ర, ఉయ్యూరు మారుతీప్రసాద్, ఆళ్ల మహేష్, ఆర్ శంకర్, నూతక్కి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో..

మంగళగిరిలోని బీసీ సంక్షేమ సంఘం కార్యక్రమంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. సంఘం నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సాదు వేణుగోపాల్, కుంచాల కృష్ణకిషోర్, మీనిగ ఆంజనేయులు, కె.వెంకటశేఖర్, వెంకటేశ్వరరావు, నక్కా నాగరాజు, వంటిపులి సుధాకర్, నక్కా గోపి తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతిరావు పూలే అని జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ అన్నారు. మండలకేంద్రంలోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మహాత్మాజ్యోతిరావు పూలే జయంతిని మంగళవారం నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో మార్పుల శివరామిరెడ్డి, కె.చిన్నప్పరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, పి.జేమ్స్ఇన్నయ్య, పాలపాటి రఘు, డి.నరేంద్రకుమార్, బి.శ్రీనివాసరెడ్డి, పి.జోసఫ్, సీహెచ్ రామమోహన్‌రెడ్డి, ఆర్.రంజన్‌బాబు, పి.చిన్న, ఇజ్రాయిల్, టి.డేవిడ్, సత్యం, సాల్మన్, కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

పూలే జీవితం నేటి తరాలకు ఆదర్శం
కత్తెర సురేష్‌కుమార్

తాడికొండ: అసమానతలపై పోరాడిన మహాత్మా జ్యోతీరావు పూలే జీవితం నేటి తరాలకు ఆదర్శమని, ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ఉన్నతంగా ఎదగాలని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. మహాత్మా జ్యోతీరావు పూలే జయంతిని పురస్కరించుకొని గుంటూరు భారత్‌పేటలోని నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్య ఆవశ్యకతను తెలియజేసి తన భార్యను దేశంలోనే తొలి మహిళా టీచర్‌గా తీర్చిదిద్ది బాలికా విద్యను ప్రోత్సహించడంతోపాటు అసమానతలు, పేదరిక నిర్మూలనకు ఎంతగానో కృషి చేశాడన్నారు. కుల, మత రహిత సమాజ నిర్మాణానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని, సమాజం విద్య పరంగా, ఆర్థికంగా ఎదిగినపుడే అభివృద్ధి సాధ్యమవుతుందని బడుగు, బలహీన వర్గాలకు ఆత్మస్థైర్యం కలిగించాడన్నారు. కార్యక్రమంలో ఫిరంగిపురం జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, మాజీ ఎంపీపీలు బండ్ల పున్నారావు, కొమ్మినేని రామచంద్రరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఆవుల సంజీవరెడ్డి, బెజ్జం మహేష్, మాజీ ఉప సరపచ్ మాదాసు ఏసురత్నం, ముఖ్య నాయకులు తాళ్ల శివనాగరాజు యాదవ్, మున్నంగి సుధాకర్ రెడ్డి, అబ్బాస్, పసుపులేటి వెంకట్రావు, బాలస్వామి, తోకల కిరణ్, ముక్కెర శివకృష్ణ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదపరిమిలో...

పెదపరిమి(తాడికొండ): తాడికొండ మండలం పెదపరిమి గ్రామంలో మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐకార్ఫ్ సంస్థ అధ్యక్షులు కేవై నాగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో ఐకార్ఫ్ సంస్థ జనరల్ సెక్రటరీ మాజీ ఎంపీటీసీ దావులూరి పోతురాజు, కావూరి గోపీ, విద్యార్థులు పాల్గొన్నారు.


పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు కత్తెర సురేష్‌కుమార్


తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

నేడు విద్యుత్ సరఫరాకు ఆటంకం

మంగళగిరి: నగర పరిధిలోని తాడేపల్లి అవర్ ప్యాలెస్ రోడ్‌లో బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు విద్యుత్‌శాఖ డీఈఈ అక్కల సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి విద్యుత్‌శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.






Thank You CM Sir
మా ప్రత్యక్ష దైవం మీరే జగనన్నా...
మా ఊపిరి ఉన్నంత వరకు మీ వెంటే అన్నా...
వైఎస్సార్ అభిమానిగా...
వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి గారి అనుచరుడిగా...
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ...
జగనన్న ఆశయాలను నెరవేర్చే సైనికుడిగా...
నిరంతరం సాగుతానని మాటిస్తూ...
నాకు మరోసారి శాసనమండలి సభ్యులుగా
అవకాశం కల్పించిన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు
గౌ॥శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి
హృదయపూర్వక
కృతజ్ఞతాభివందనములు
పెనుమత్స వి.వి.సూర్యనారాయణరాజు
(డా॥ సురేష్‌బాబు)
శాసనమండలి సభ్యులు , విజయనగరం


జగనన్నకు కృతజ్ఞతలు
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో ఉన్నత ఉద్యోగంలో ఉన్న నన్ను
గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా నిలిపి,
నా రాజకీయ అరంగ్రేటానికి పునాదులు వేసారు..
మన ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే ప్రతిష్టాత్మకమైన
గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నన్ను ఎంపిక చేసి
మూడు దఫాలుగా పోత్సహించారు...
మాట ఇస్తే మడమ తిప్పడనే మాటను అనేక సార్లు నిజం చేస్తున్న మీరు
మాట ఇవ్వకపోయినా, వెనుకబడిన వర్గాలను అందలం ఎక్కించాలనే
అకాంక్షకు తగ్గట్టుగా యం.యల్.సి. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన
బి.సి., యస్.సి., యస్.టి., మైనార్టీ వర్గాలకు ప్రాధాన్యతనిస్తున్నారు.
ఆ క్రమంలోనే నన్ను యం.యల్.సి.గా ఎన్నిక చేసారు మీరు.
మీ రూపంలో చట్ట సభలో అడుగు పెట్టి ప్రజాసేవకు అంకితం
అవ్వాలనే నా కోరికను నేరవేర్చిన నా దైవం
శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారికి
నా హృదయపూర్వక కృతజ్ఞతలు...
ఏమిచ్చి
మీ రుణం తీర్చుకోగలను జగనన్న...
సదా మీకు తోడుగా...
నా ఈ జీవితం
ప్రజా సేవకే అంకితం...
మీ...
చంద్రగిరి ఏసురత్నం
శాసన మండలి సభ్యులు